అనుదినం జనపక్షం
www.navatelangana.com
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
కుమురం భీం-ఆసిఫాబాద్
1
సోమవారం 02 జనవరి 2023

ఎంఆర్‌పీఎస్ జెండా ఆవిష్కరణ

కౌటాల : మండలకేంద్రంలోని కొమురంభీం చౌరస్తా వద్ద ఎంమ్మార్పీఎస్ ఆవిర్భావ జెండాను ఆ సంఘం నాయకులు ఎగరవేశారు. ఎంఆర్‌పీఎస్ స్థాపించబడి నేటికి 28 ఏండ్లు పూర్తయినందున జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పీఎస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పిట్టల సత్యనారాయణ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం 28 ఏండ్లుగా పోరాడుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నాయన్నారు. ఎస్సీలో ఏబీసీడీ వర్గీకరణ కోసం ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాధిగ ఆధ్వర్యంలో మరో పోరాటం చేయడానికి సిద్ధమవుతున్నామని పేర్కొన్నారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్, టీఆర్ఎస్ నాయకులు మధూకర్, వికలాంగుల సంఘం మండలాధ్యక్షుడు గొడిసెల రాజేష్, ఎంఎస్‌సీ మండల నాయకులు దాసరి విఠల్‌గౌడ్, ఎంఆర్‌పీఎస్ నాయకులు దుర్గం బానయ్య, గోగర్ల సురేష్, భీంరావు, దివాకర్, విఠల్, సంతోష్, మల్లేష్, సుదర్శన్, శ్యాంరావు, రావూజీ పాల్గొన్నారు.

కాపు సంఘం భవనానికి రూ. 15 లక్షలు మంజూరు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్‌లో మున్నూరు కాపు సంఘం భవనానికి నిధులు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, ఎమ్మెల్సీ దండె విఠల్ ప్రకటించారు. ఆదివారం కాగజ్‌నగర్‌లో కాపు సంఘం భవనంలో సంఘం క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే నిధులు రూ. 10 లక్షలు, ఎమ్మెల్సీ నిధులు రూ. 5 లక్షలను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. భవన నిర్మాణానికి కులస్థులు ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని సూచించారు. సామాజిక కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సీహెచ్ శంకర్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు సోమశేర్, కాపు సంఘం తాలూకా అధ్యక్షులు కలికోట రమణయ్య, కార్యదర్శి ఎమ్మాజి సంతోష్, కోశాధికారి దెబ్బటి జలపతి, నాయకులు వల్లాల యాదగిరి, తుమ్మ రమేష్, గజ్జి రామయ్య, తాటి రాంచందర్, గజ్జల లక్ష్మణ్, గజ్జి వాసుదేవ్, ఈస సత్యనారాయణ పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ చేయాలి

నవతెలంగాణ-జన్నారం

యాదవులకు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించాలని ఆ సంఘం జన్నారం మండల గౌరవ అధ్యక్షులు రేంకల హన్మండ్లు, మండల అధ్యక్షులు బొంతల మల్లేష్ అన్నారు. ఆదివారం యాదవ సంఘం భవనంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. యాదవులంతా ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలన్నారు. రెండో విడత గొర్రెలను పంపిణీ చేసి యాదవులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. అనంతరం జన్నారం మండల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కాలెండర్‌ను మండల పశువైద్యాధికారి డాక్టర్ కస్తూరి శ్రీకాంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గోట్ల రాజేష్ యాదవ్, సంధినేని సురక్షన్, గట్టు మహేష్ యాదవ్,గొట్ల గోపాల్,ఆవుల రాజన్న,తొట్ల మల్లేష్,సందేవేని మల్లేష్,మెంగని మహేష్, మెంగని కొమురయ్య,పిండి నరేష్,గడ్డి విష్ణు,తొట్ల మొగిలి తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆర్ట్ ఎగ్జిబిషన్

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ఆదివారం విద్యార్థులచే నిర్వహించిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ పలువురిని ఆకట్టుకుంది. పాఠశాల విద్యార్థులు రూపొందించిన పలు ఆర్ట్స్‌తో పాటు క్రాఫ్ట్ అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జియా ఉల్ హక్ మాట్లాడుతూ పిల్లలలోని సృజనాత్మకతను వెలికి తీసి వారికి కళలు, పర్యావరణం పట్ల అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్లాస్టిక్, థర్మాకోల్ ఉపయోగించకుండా విద్యార్థులు ఎగ్జిబిట్స్‌ను తయారుచేయడం ఈ ప్రదర్శనలో ప్రత్యేకమని కరస్పాండెంట్ దోమల సురవర్ధన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పూసల శ్రీనివాస్‌రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సీఐటీయూ మండల కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-చింతలమానెపల్లి



మండలంలోని బాలాజీ అనుకొడ రైతు వేదికలో ఆదివారం సీఐటీయూ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నిక నిర్వహించారు. కన్వీనర్‌గా డోర్లికర్ విలాస్, కో కన్వీనర్‌గా అగాడి మంగళ, అనురాధను ఎన్నికయ్యారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంబాల ఓదెలు, నాయకులు వెలిశాల కష్ణమాచారి, కమిటీ సభ్యులు రవి, గణేష్, శంకర్, రవి, హంస, నిర్మల, శివాని, జయ, పద్మ, తరాబాయి, బుర్రి భీమయ్య ,మారుతీ, కిష్టరావు, సంతోష్ ,మరియు ఆశా అంగన్వాడీ హమాలీ మిషన్ భగీరథ గ్రామ పంచాయితీ ఇతర అన్ని రంగాల కార్మికులు పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం

నవతెలంగాణ-జన్నారం

ఆదివాసి గిరిజనులకు, ఎస్సీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలం చెందిందని తెలంగాణ ఆదివాసి, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు ఎస్కే అబ్దుల్లా అన్నారు. ఆదివారం మండలంలోని పలు ఆదివాసీ, గిరిజన గ్రామాలలో ఆ సంఘం సభ్యులు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పలువురికి సభ్యత్వ కార్డులను అందజేశారు. ఆదివాసి, గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పోడు భూములకు పట్టాలు ఎస్సీలకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టి ప్రభుత్వం వాటిని విస్మరించిందన్నారు. ఆదివాసీలు సాగు చేసుకుంటున్న పోడు భూములకు వెంటనే పట్టాలి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేకపోతే సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

ఏఐటీయూసీ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-జైపూర్

ఇందారం -1ఏ గని పిట్ కార్యదర్శి చింతల నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గని కార్మికులతో కలిసి ఏఐటీయూసీ నూతన క్యాలండర్ ఆవిష్కరించారు. 1920లో స్థాపించబడిన ఏఐటీయూసీ ఆధర్వంలో కార్మికుల హక్కుల పరరక్షణ కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. వేజ్ బోర్డులో మెరుగైన వేతన ఒప్పందం, కాంట్రాక్టీకరణ, ప్రవేటీకరణ, కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాల కోసం పోరాడుతున్న ఏఐటీయూసీ కార్మిక సంఘాన్ని ఆదరించాలని కోరారు. కొత్త సంవత్సరంలో రక్షణతో కూడిన ఉత్పత్తితో పాటు కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆఫీస్ బేరర్ నాగభూషణం, సహాయ పిట్ కార్యదర్శి రాజయ్య, విజయ్ కుమార్, అజయ్, మైపాల్, సంపత్‌రెడ్డి, వెంకటస్వామి, సురేష్, కేశవ్, పద్మరాజు పాల్గొన్నారు.

మినీ మేడారం జాతరకు ఏర్పాట్లు

నవతెలంగాణ-కాగజ్‌నగర్

కాగజ్‌నగర్ పట్టణానికి సమీపంలోని పెద్దవాగు వద్ద ప్రతీ ఏడాది నిర్వహించే మినీ మేడారం జాతర నిర్వహణకు ఏర్పాట్లు చేపడుతున్నట్లు జాతర అధ్యక్షుడు తుమ్మ రమేష్ తెలిపారు. ఆదివారం జాతర నిర్వహించే స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 1 నుండి నాలుగో తేదీ వరకు జాతర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, కమిటీ సభ్యులు అవదూత శ్రీనివాస్, మంద రాజయ్య, కోట శంకర్, దొంతమల్ల వెంకటేష్, పిర్సింగుల శ్రీనివాస్, బొమ్మెల వెంకటేష్ పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే పంచాయతీ అభివృద్ధి

నవతెలంగాణ-జన్నారం

సమిష్టి కృషితోనే గ్రామ పంచాయతీ మరింత అభివృద్ధి చెందుతుందని జన్నారం మండలం రోటిగుడా సర్పంచ్ మల విజయ లక్ష్మణ్ అన్నారు. ఆదివారం రోటిగూడ గ్రామ పంచాయతీలోని మల్టీపర్పస్ వర్కర్స్ గ్రామ వార్డు సభ్యులకు, వారి కుటుంబ సభ్యులకు నూతన సంవత్సరం సందర్భంగా కొత్త బట్టలు పెట్టి, శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివద్ధి చెందాలంటే సక్రమంగా నడవాలంటే వార్డు సభ్యుల మల్టీపర్పస్ వర్కర్ల, సహాయం ఎంతో ఉంటుందన్నారు. గ్రామపంచాయతీ పాలకవర్గం మల్టీపర్పస్ వర్కర్స్ అంతా కలిసి గ్రామాన్ని మండలంలో ఉత్తమ గ్రామ పంచాయతీగా చేయడానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ భారతపు సత్యనారాయణ, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

అంధుల పాఠశాలలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

నవతెలంగాణ-నస్పూర్

అంధుల పాఠశాలలో ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఎస్ఆర్పి1 గనికి చెందిన ఎలక్ట్రికల్ ఫోర్ మెన్ మామిడి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత చెడు అలవాట్లకు బానిసై తప్పుదోవ పడుతున్నారని, నూతన సంవత్సరం అంటే కొంతమంది మద్యం, మాంసం అంటూ వృధా ఖర్చులు పెడుతున్నారని, అలాకాకుండా సేవాభావం కలిగి ఉండి వృద్ధులు, అనాథలు, అంధులు లాంటి వారికి సహాయం అందించాలని కోరారు. అనంతరం పిల్లలతో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. అలాగే పండ్లను పంపిణీ చేశారు.

ఘనంగా బీమా కోరేగావ్ విజయ్ దివస్


నస్పూర్‌లో..

నవతెలంగాణ-నస్పూర్

మున్సిపాలిటీ పరిధిలోని సీసీసీ కార్నర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీమా కోరేగావ్ విజయ దివస్ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యుగేందర్ సాయి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఈ దేశ మూల నివాసులైన వారిపై బ్రాహ్మణులు మనుధర్మంతో చిత్రవిచిత్రాలుగా వేధిస్తూ శిక్షించేవారని, శూద్రులు అతిశూద్రులను ముట్టుకోవడం కాకుండా చూస్తేనే మైల పడిపోయే విధంగా మనుషులను జంతువుల కంటే హీనంగా చూసేవారని పేర్కొన్నారు. ఆ పరిస్థితికి అనుగుణంగా బ్రిటిష్ 5వ వంతు సహాయంతో 500 మహావీర్ పోరాట యోధులు 28000 మంది పీశ్వ బ్రాహ్మణులపై విజయం సాధించడం జరిగిందని, 1818 సంవత్సరం జనవరి 1న ఈ యుద్ధంలో విజయం సాధించడం జరిగిందని తెలిపారు. 1927న బాబాసాహెబ్ అంబేద్కర్ ఈ ప్రాంతాన్ని వీక్షించి జనవరి ఒకటవ తేదీ ప్రతి సంవత్సరము బీమా కోరేగావ్ విజయ దివస్ జరుపుకోవాలని పిలుపునిచ్చారు. భీమ్ కోరేగావ్ విజయ్ స్థూపం కోసం కృషిచేసిన దాసరి వెంకటరమణకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాల ప్రెసిడెంట్, టీం మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దాసరి వెంకటరమణ, మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు మనోజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రామస్వామి, ఉపాధ్యక్షుడు రత్న, పసరుకొండ రాజయ్య, నందయ్య, పత్తెం రాయమల్లు, ధోనిపల్లి లింగయ్య, తలారి రాజు, బాబురావు, శ్రీనివాస్, పండుగ శ్రీధర్, సతీష్ బాబు, కీర్తి పాల్గొన్నారు.

మంచిర్యాల : దేశంలో అనైక్యతలను సృష్టిస్తున్న మనువాద వ్యవస్థను నిర్మూలించడానికి 205 ఏళ్ళ క్రితమే పోరాటం సల్పిన భీమా కోరేగావ్ అమరవీరులు అందించిన చైతన్యంతో కులవ్యవస్థ నిర్మూలనకు దేశ ప్రజలందరూ నడుం బిగించాలని వివిధ దళిత, బహుజన సామాజిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలో "భీమా కోరేగావ్ అమరవీరుల శౌర్య దివస్" ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన ఐక్యవేదిక నాయకులు పలిగిరి కనకరాజు, సామాజిక న్యాయ వేదిక కన్వీనర్ రంగు రాజేశం, సింగరేణి ఉద్యోగుల సంఘం నాయకులు దేవి సత్యం, ఎస్సీఎస్టీ సంఘం జిల్లా అధ్యక్షులు గొడిసెల రాజారాం, దళిత హక్కుల పోరాట సమితి నాయకులు దేవి పోచయ్య, బహుజన ఉద్యమ నాయకులు తోట భూమన్న, మానవ వికాస వేదిక నాయకులు మడిశెట్టి సత్యనారాయణ, జనవిజ్ఞాన వేదిక నాయకులు ఎడ్ల కిష్టయ్య, సమతా సైనిక్ దళ్ రాష్ట్ర నాయకులు దుర్గం రామ్మూర్తి, ఉపాధ్యాయ సంఘం నాయకులు శ్రీమన్నారాయణ, జై భారత్ అధ్యక్షులు సలీం, మునిసిపల్ కార్మిక సంఘం నాయకులు జైపాల్ సింగ్, దళిత విద్యార్థి సంఘం నాయకులు జుమ్మిడి గోపాల్, ఆడెపు సమ్మయ్య, మధు వివిధ దళిత బహుజన ప్రజాస్వామిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కౌటాల : మడలకంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భీమకోరెరావు ఘటన విజయోత్సవం సందర్భంగా ఎంపీపీ బసార్కర్ విశ్వనాథ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి విజయోత్సవాన్ని గుర్తుచేసుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. మండలకేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో నూతన సంవత్సరానికి యువకులు, పిల్లలు, పెద్దలు కేకులు కట్ చేసి నూతన సంవత్సరం సంబరాలు జరుపుకున్నారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కౌటాల సీఐ బుద్దె స్వామి ఆధ్వర్యంలో ఎస్ఐ ప్రవీన్‌కుమార్ బందోబస్తు ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో నేతకానీ మహర్ సంఘం మండలాధ్యక్షుడు దుర్గం జానకిరావు పాల్గొన్నారు.

రెబ్బెన : మండలకేంద్రంలో భీమకోరెగావ్ యోద వీరుల 205 మానవవందన కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో వంకులం మహర్ అధ్యక్షులు చునార్కర్ శంకర్, వంకులం ఆరెకుల సంఘం అధ్యక్షుడు పాలె వెంకటి, రాథోడ్ బాబురావు, అజ్మెర మురళీ, సోమయ్య, డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మాకూరి సతీష్ పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకల్లో విషాదం

- వన్యప్రాణుల వేటకు అమర్చిన విద్యుత్ తీగలు తగిలి యువకుడి మృతి


ఫోటో : మతుడు ఆదె విష్ణు(17) (ఫైల్)

నవతెలంగాణ-కాగజ్‌నగర్ రూరల్

నూతన సంవత్సర వేడుకల్లో వణ్యప్రాణుల వేటకోసం అమర్చిన విద్యుత్ తీగలు కోసినిలో విషాదాన్ని మిగిల్చాయి. రూరల్ ఎస్సై సోనియా, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కోసిని గ్రామానికి చెందిన ఏడుగురు యువకులు పర్దాన్ గూడ సమీపంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. అర్ధరాత్రి వరకు ఆనందంగా ఆడుతూ పాడుతూ గడిపారు. రాత్రి 12.30 గంటల సమయంలో భోజనాలు చేసేందుకని సమీపంలోని ఓ చెట్టు వద్దకు వెళ్ళేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో అక్కడ వన్యప్రాణుల వేటకోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి ఆదె విష్ణు(17) అక్కడికక్కడే మృతి చెందాడు. తోటి స్నేహితులు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు. మతుడు ఆదె విష్ణు రెబ్బెన ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. మతుడి తండ్రి ఆదె క్రిష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై తెలిపారు. మతుని కుటుంబాన్ని కోసిని సర్పంచి నగునూరి శ్రీనివాస్ గౌడ్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వైస్ చైర్మన్ నగునూరి తిరుపతి గౌడ్‌లు పరామర్శించారు. కాగా వన్యప్రాణుల వేటకోసం విద్యుత్ తీగలు అమర్చిన నింధితులను గుర్తించినట్టు సమాచారం. కోసిని గ్రామానికి చెందిన నలుగురు వ్యక్తులు ఈ తీగలు అమర్చినట్టు తెలిసింది. వీరిలో ఒకరిని విచారించగా మిగతా ముగ్గురు వ్యక్తుల సమాచారం తెలిపినట్టు సమాచారం.

పోలీసుల హెచ్చరికలు బేఖాతర్

వన్యప్రాణుల వేటకోసం విద్యుత్ తీగలు అమర్చవద్దని పోలీసుశాఖ చేస్తున్న హెచ్చరికలను వేటగాళ్లు బేఖాతర్ చేస్తున్నారు. విద్యుత్ తీగలు అమర్చవద్దని ఇటీవలే జిల్లా ఎస్పీతోపాటూ కాగజ్‌నగర్ డీఎస్పీ ప్రకటన జారీ చేశారు. ఎవరైనా అక్రమంగా విద్యుత్ తీగలను అమర్చితే ఐపీసీ సెక్షన్ 308, ఇండియన్ ఎలక్ట్రిసిటీ ఆక్ట్ సెక్షన్ 135 ప్రకారం నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేయడంతోపాటూ పీడీ యాక్టు సైతం నమోదు చేస్తామని పేర్కొన్నారు. అయినప్పటికీ వేటగాళ్ళ తీరుమారడంలేదు. గత సంవత్సరం ఈజ్‌గాం పోలీస్‌స్టేషన్ పరిధిలోని విలేజ్ నెంబర్ 3 సమీపంలో వేటగాళ్ళ ఉచ్చుకు బలై గన్నారం గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మతి చెందిన ఘటనలున్నాయి. వన్యప్రాణుల వేటగాల్లపై పోలీసులు కటిన్ద చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మహిళా సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు



నవతెలంగాణ-జైపూర్

చెన్నూర్ నియోజకవర్గం పరిధిలో గ్రామ పంచాయతీల వారిగా సమ్మక్క సారలమ్మ మహిళా సంఘ భవన నిర్మాణాలకు ప్రభుత్వ పరంగా నిధులు మంజూరైనట్లు స్థానిక ఎంపీపీ గోదరి రమాదేవి లక్ష్మన్, జడ్పీటీసీ మేడి సునిత తిరుపతి తెలిపారు. ఈ సంధర్భంగా ఆదివారం ఉదయం కానుకూరు, షెట్‌పల్లి గ్రామ పంచాయతీల పరిధిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేధిక మీదుగా సీఎం కేసీఆర్ చిత్ర పటానికి మహిళా సంఘ సభ్యులతో కలిసి పాలాభిషేకం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బాల్క సుమన్ కృషి ఫలితంగామండల పరిధిలో మహిళా సంఘ భవన నిర్మాణాలకు రూ.2 కోట్ల 16 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. నియోజకవర్గం పరిధిలో గల 102 గ్రామ పంచాయతీల పరిధిలో నూతనంగా మహిళా సంఘ భవనాలు నిర్మించనుండగా మొదటి విడతగా 58 గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. ఒక్కొక్క మహిళా సంఘం భవన నిర్మాణం కోసం రూ.18 లక్షల అంచనా వ్యయంతో భవన నిర్మాణాలు పూర్తి చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పరిధిలో గల వివిధ గ్రామాలలో 16 మహిళా సంఘ భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం రాజకుమార్, సీసీ దీపక్, వీఓ అశ్విని, సంగీత, కళాదేవి పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పాలాభిషేకం

కోటపల్లి : మండలంలోని ఆలుగామా గ్రామంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆదివారం సర్పంచ్ అధ్యక్షతన గ్రామ మహిళలు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ కుమ్మరి సంతోష్ మాట్లాడుతూ గ్రామానికి మహిళ భవనం మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు, చెన్నూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే బాల్క సుమన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.మహిళల బాగు కోసం పనిచేసే ఏకైక పార్టీ బిఆర్‌యస్ అని కొనియాడారు. గత ప్రభుత్వాలు మహిళలకి చేసిందేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం సుభిక్షంగా, సుఖ సంతోషాలతో ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ సంఘం సభ్యులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రశాంతంగా న్యూ ఇయార్ వేడుకలు

- సోషల్ మీడియాలో హోరెత్తిన శుభాకాంక్షలు
- సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దివాకర్‌రావు


మంచిర్యాలలో..

నవతెలంగాణ-మంచిర్యాల

ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు జిల్లాలో ప్రశాంతంగా జరిగాయి. న్యూ ఇయర్ ఆరంభాన్ని స్వాగతిస్తూ ప్రజలు ప్రత్యేక సంబరాలను జరిపారు. ఆదివారం అర్ధరాత్రి వరకు విందు వినోదాలతో ఆహ్లాదకరమైన వాతావరణం లో సంబరాలు హోరెత్తాయి. సోమవారం కొత్త సంవత్సరం సందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. టిఆర్ఎస్ యువజన విభాగం ఆధ్వర్యంలో జరిగిన న్యూ ఇయర్ వేడుకలకు ఎమ్మెల్యే దివాకర్ రావు, నడిపెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ విజిత్ రావు హాజరై కేక్ కట్ చేసి సంబరాల్లో పాల్గొన్నారు. ఇండ్ల ముందు ఆకట్టుకునే రంగవల్లికలను మహిళలు యువతులు తీర్చిదిద్దారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డిసిపి అఖిల్ మహాజన్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. తెల్లవారుజాము వరకు ప్రధాన కూడళ్ల వద్ద డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టారు.


కోటపల్లిలో..

కోటపల్లి : మండలంలోని రాంపూర్ గ్రామంలో 2023 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకల్లో చెన్నూర్ రూరల్ సీఐ విద్యాసాగర్, కోటపల్లి ఎస్సై వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్ మాట్లాడుతూ మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉంటూ సంవత్సరంలో ఎలాంటి చెడు అలవాట్లకు పాల్పడకుండా సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోటపల్లి మండల యూత్ అధ్యక్షులు మరిశెట్టి విద్యాసాగర్,బి ఆర్‌యస్ నాయకులు పడాల శ్రీనివాస్, మరిశెట్టి మల్లయ్య, ఒడ్డి మల్లయ్య,పడాల కమలాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర వెలకట్టలేనిది

- జడ్పీ చైర్‌పర్సన్ కోవ లక్ష్మీ
- నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-ఆసిఫాబాద్

ప్రజాస్వామ్యానికి ఉన్న నాలుగు స్తంభాల్లో పత్రికలు ఒక స్తంభంగా ఉన్నాయని వాటి పాత్ర వెలకట్టలేనిదని జెడ్పి చైర్ పర్సన్ కోవలక్ష్మి అన్నారు. ఆదివారం తన నివాసంలో నవ తెలంగాణ 2023 క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో పత్రికలు ముఖ్య భూమిక పోషించాలన్నారు. పత్రికలు ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని హితవు పలికారు. సమాజంలో ఉన్న మంచిచెడులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియడానికి పత్రికలు ప్రధాన పాత్ర వహిస్తాయన్నారు. ఒక వర్గానికి మాత్రమే అనుకూలంగా ఉండేలా పత్రికల పని చేయకూడదని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆత్రం సక్కు క్యాలెండర్ ఆవిష్కరించి అనంతరం మాట్లాడుతూ జర్నలిజం అనేది గొప్ప విలువలతో కూడుకున్నదని ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. సమాజంలో ఉన్న లోటుపాట్లను ప్రజలకు తెలియజేయడానికి పత్రికలు ఉపయోగపడతాయన్నారు. ఫోర్త్ ఎస్టేట్ జర్నలిజం విలువలను కాపాడేలా జర్నలిస్టులు వ్యవహరించాలని కోరారు. తప్పులు ఎత్తి చూపినప్పుడు సవరించుకోవడానికి అవకాశం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు శ్రీనివాస్, ప్రకాష్, చైతన్య, నవతెలంగాణ రిపోర్టర్ బాలాజీ, మహేష్, యాదగిరి పాల్గొన్నారు.

ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తున్నాం

నవతెలంగాణ-నస్పూర్

సింగరేణి సిఅండ్ ఎండి శ్రీధర్ సూచనలు, సలహాలతోనే మెరుగైన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధిస్తున్నామని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అన్నారు.ఆదివారం సింగరేణి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులకు, అధికారులకు, వారి కుటుంబ సభ్యులకు ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీరాంపూర్ ఏరియా లోని అన్ని గనులలో మెరుగైన ఉత్పత్తి 100 శాతం సాధించామని, డిసెంబర్ నెలలో ఆర్కే6 గని నిర్దేశించిన లక్ష్యానికి 131 శాతం సాధించి ముందంజలో ఉందని పేర్కొన్నారు. భూగర్భ గనుల కంటే ఉపరితల గనుల్లో ఉత్పత్తి ఎక్కువ సాధించవచ్చని, రానున్న రోజులలో ఎక్కువగా ఉపరితల గనులు ప్రారంభించుకొని సింగరేణి నష్టాలను పూర్తిగా తొలగించుకోవచ్చని తెలిపారు. సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌తో దేశవ్యాప్తంగా వెలుగులు విరజమ్ముతుందని, అలాగే సోలార్ ప్లాంట్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. సింగరేణి ఇంకా 100 నుండి 150 సంవత్సరాల భవిష్యత్తు కలిగి ఉందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జీఎం త్యాగరాజు, డీజీఎంలు, సింగరేణి అధికారులు పాల్గొన్నారు.

సంఘం అభివృద్ధికి కలిసిరావాలి

నవతెలంగాణ-నస్పూర్

నస్పూర్ రెడ్డి పరివార్ సంక్షేమ సంఘం అభివృద్ధికి రెడ్డి కులస్తులు కలిసిరావాలని రెడ్డి సంఘం బాధ్యులు అన్నారు. సీసీసీలోని పుప్పిడి బాపురెడ్డి భవనంలో లచ్చిరెడ్డి చేతుల మీదుగా ఆదివారం సంఘం నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 25 ఏళ్ల నుంచి ఇప్పటి వరకు సంఘం కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని, వాటిని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఇందులో భాగంగానే నూతన కార్యాలయాన్ని ప్రారంభించామన్నారు. వచ్చే ఏడాదికల్లా మరింత అభివృద్ధి చెందేందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్ కార్యక్రమాల గురించి చర్చించేందుకు ఈ నెల 5వ తేదీన 5గంటలకు నిర్వహించే సమావేశానికి, 8న నిర్వహించే నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణకు రెడ్డి కుల బాంధవులు తరలిరావాలన్నారు. ముందుగా అధ్యక్షుడిగా వ్యవహరించి మరణించిన యెక్కటి రాంరెడ్డికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో గొట్టం తిరుపతిరెడ్డి, అనుమాండ్ల వెంకటరెడ్డి, కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏనుగు రవీందర్‌రెడ్డి, మంద మల్లారెడ్డి, కెడిక ప్రకాష్ రెడ్డి, విజయపాల్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాజిరెడ్డి, జితేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

- ఎస్సీ, ఎస్టీ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న

నవతెలంగాణ-జన్నారం

ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని, జీఓ 317 అమలు కారణంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని ఎస్సీ,ఎస్టీ ఉపాధ్యాయ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జాడి రాజన్న డిమాండ్ చేశారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన పత్రిక విలేకరులతో వారు మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా బదిలీలు లేకపోవడంతో ఒకే పాఠశాలలో 8 నుంచి 11 సంవత్సరాలుగా పనిచేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల రేషనలైజేషన్ లేకపోవడంతో విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోవడం విద్యార్థులు లేనిచోట ఉపాధ్యాయులు ఉండటంతో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని వెంటనే రేషనలైజేషన్,పదోన్నతుల, బదిలీల ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. 13 జిల్లాల స్పౌజ్ టీచర్లకు తగు న్యాయం చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నోట్ బుక్స్ కూడా ఉచితంగా అందించాలన్నారు, ప్రాథమిక స్థాయిలో ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం పకడ్బందీగా అమలగుటకు, పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామటెంకి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రాజన్న, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ముంజం మల్లేష్, మండల అధ్యక్షులు తుంగూరిగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘరంగా తులసీరామ్ మహారాజ్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కౌటాల

మండలంలోని గుండాయిపేట గ్రామంలో తులసీరామ్ మహారాజ్ వందవ జన్మదినాన్ని గ్రామస్తులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని హనుమాన్ ఆలయం నుండి అన్ని వాడల్లో మహారాజ్ పల్లకితో ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. స్వామి అడుగుజాడల్లో నడవడం వల్ల గ్రామంలోని అందరు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటున్నారని, స్వామీజీ ప్రవచనాలు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన తులసీరామ్ మహారాజ్ కూతురు ప్రభావతి రాసిపల్లె అన్నారు. పల్లకి ఊరేగింపులో గ్రామ సర్పంచ్ జాడి సునీత దిలీప్, ఎంపీపీలు విశ్వనాథ్, డుబ్బుల నానయ్య, ఉప సర్పంచ్ చాప్లె లహంచు, గ్రామంలోని మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో నివేదిక ఆవిష్కరణ

నవతెలంగాణ-నిర్మల్

జిల్లా కేంద్రంలో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఆర్టీసీ డీపో మేనేజర్ సాయన్న నివేదికను ఆవిష్కరించారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 1932 సంవత్సరం నవంబర్ 5న డీపో ఏర్పాటు చేశారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1932లో నిర్మించిన 16 డిపోలలో ఈ డిపో ఒకటని ఆయన తెలిపారు. 500 మంది ఉద్యోగులు 140 బస్సులతో రోజు రూ.25 లక్షల ఆదాయం వస్తుందని అన్నారు. రోజుకి 40 వేల మంది ప్రయాణికులను తమ తమ గమ్యస్థానాలకు చేరవేస్తూ ప్రయాణికుల ఆదరాభిమానాలు పొందుతూ దిన దినాభివృద్ధి చెందుతూ ప్రయాణికుల సేవలో నిమగ్నమై ప్రయాణికులకు చేరువైందని అన్నారు. సురక్షితమైన, సుఖవంతమైన ప్రయాణాన్ని అందిస్తుందని అన్నారు. 90 సంవత్సరాలు ముగించుకొని ప్రయాణికులకు మరెన్నో సేవలు చేసేందుకు నిర్మల్ డిపో సిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్రమంలో సహాయ మేనేజర్లు ఐ. రాజశేఖర్, శ్రీకర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

కెనాల్‌లో పడి వృద్ధుడి మృతి

నవతెలంగాణ-దిలావర్‌పూర్

కెనాల్‌లో పడి వృద్ధుడు మృతిచెందిన సంఘటన ఆదివారం నర్సాపూర్ మండలంలోని టెంబుర్ని గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. టెంబుర్ని గ్రామానికి చెందిన వీఆర్ఏ గైని మల్లెన్న (69) మతి స్థిమితం సరిగా లేక శుక్రవారం ఇంటినుండి బయటకు వెళ్లి పోయాడు. అతని ఆచూకీ కోసం చుట్టుపక్క గ్రామాలలో వెతకగా ఆదివారం రోజున టెంబుర్ని గ్రామ శివారులోని ఎస్ఆర్ఎస్పీ బ్యాక్ వాటర్ కెనాల్‌లో పడి మృతదేహాన్ని గుర్తించామని తెలిపారు. అతని చిన్న కుమారుడు భోజన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై గీత తెలిపారు. మల్లెన్న అంత్యక్రియల రెవెన్యూ శాఖ నుంచి రూ.10 వేలు గిర్దావర్ వేణుగోపాల్ ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన వెంట వీఆర్ఏలు ఉన్నారు.

కలెక్టర్, ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే జోగు రామన్నలను ఆదిలాబాద్ లయన్స్ క్లబ్స్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగానే ఆదివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసి నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్స్ తరపున 20 దుప్పట్లు అందించారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే జోగు రామన్నను కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్స్ జోన్ చైర్‌పర్సన్ రమాకాంత్, అధ్యక్షులు విశ్వాస్, ప్రకాష్, సభ్యులు మధుసూదన్ రావు, అన్వార్ అలీ, నూరని, అశోక్, బండారి దేవన్న పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో..

బీజేపీ జిల్లా అధ్యక్షులు పాయల శంకర్ ఆదివారం జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేద విద్యార్థులకు పంచడానికి నోట్ బుక్స్ అందజేశారు. ఆయన వెంట, బీజేపీ జిల్లా నాయకులు అధినాథ్, లాలా మున్న ఆకుల ప్రవీణ్, రాజేష్, శ్రీనివాస్, విజయ్, రత్నాకర్‌రెడ్డి, ధోని జ్యోతి, మనోజ్, వెంకన్న ఉన్నారు.

టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో ..

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్‌ను, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిని, ఎమ్మెల్యే జోగు రామన్నను టీఎన్‌జీఓ సంఘం నూతన సంవత్సరం సందర్భంగా ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎన్‌జీఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అశోక్, ఏ.నవీన్ కుమార్, సంఘం నాయకులు ఉన్నారు.

ఎస్టీయూటీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఎస్టీయూటీఎస్ క్యాలెండర్‌ను ఆదివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే జోగురామన్న ఆవిష్కరించారు. ఆదివారం ఎస్టీయూటీఎస్ సంఘం నాయకులు నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్‌ను, ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. వారి వారి క్యాంప్ కార్యాలయాల్లో కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు జాదవ్ అశోక్ కుమార్, మూగ శ్రీనివాస్ సంఘం నాయకులు ఉన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం

- మాజీ ఎంపీ.రాథోడ్ రమేష్

నవతెలంగాణ-ఇంద్రవెల్లి

తెలంగాణ ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తోందని మాజీ ఎంపీ రాథోడ్ రమేష్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాయల శంకర్‌తో కలిసి ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా ఇంద్రాదేవి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలతో వారి ప్రజాప్రతినిధులే లాభపడుతున్నారని ఆరోపించారు. అనేక పథకాల్లో వాటాల పర్వం కొనసాగుతుందని అన్నారు. రాబోయే కాలంలో బీజేపీ ప్రజలకు మంచి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టనుందని భరోసా ఇచ్చారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకాలు తీసుకు వెళ్లారు. రాబోయే ది బీజేపీ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండేరి రమేష్, రాజశేఖర్, రాజలింగు, గోపాల్ సింగ్, ఎంపీటీసీ భీమ్ రావ్, దిలీప్ మోరే పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి



నవతెలంగాణ-ఆదిలాబాద్ కలెక్టరేట్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులు ఎమ్మెల్యే జోగు రామన్నను ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షాలు తెలియజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు అందించాలని కోరగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జర్నలిస్టులు మెడపట్ల సురేష్, అల్కే అశోక్, పడిగెల రాజేష్, షేక్ మోయిజ్, రొడ్డ దేవిదాస్, పసుపుల స్వామి, అస్మత్ అలీ, కలాల అభిలాష్, మహమ్మద్ రఫీ, గాజరి శ్రీకాంత్, సుభాష్, అనిల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సీఐ



నవతెలంగాణ-ఖానాపూర్

నవతెలంగాణ-2023 క్యాలెండర్‌ను ఆదివారం ఖానాపూర్ సీఐ అజయ్ బాబు, ఎస్సై శంకర్, పెంబి ఎస్సై రజినీకాంత్‌ల చేతుల మీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ సమాజంలో నవతెలంగాణ పత్రికకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో నవతెలంగాణ విలేకరులు ఆసూరి సంతోష్ కుమార్, రాజారాం, పడాల లక్ష్మీనారాయణ, ప్రముఖ న్యాయవాది మంత్రరాజ్యం సురేష్ పాల్గొన్నారు.

స్వీయ కథ రచన పోటీలు

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

స్వీయ కథ రచన పోటీలను ఆదివారం శాంతినగర్‌లోని పోరెడ్డి వసుధఅశోక్ ఆధ్వర్యంలో తమ నివాసంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయంలో ఈ పోటీలను నిర్వహించారు. పోరెడ్డి వసుధఅశోక్ ఏర్పాటు చేసిన గ్రంథాలయానికి నిత్యం పిల్లలు చదువుకునేందుకు వస్తున్నారు. పిల్లల సామర్థ్యాన్ని పెంచేందుకు ఏర్పాటు చేశారు. వారి సామర్థ్యాన్ని పరీక్షించేందుకు స్వీయ కథ రచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతగా తెలుగు పండితులు పసుల ప్రతాప్, నుటెంకి సత్యనారాయణ వ్యవహరించారు. ఇందులో ప్రతిభ కనబర్చిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు. అనంతరం సర్టిఫికేట్లను అందజేశారు. ప్రతిభ కనబర్చిన వారిలో ప్రథమ బహుమతి రితేష్, ద్వితీయ బహుమతి సంజన, తృతీయ బహుమతి జె.సన్నిధి, కన్సోలేషన్ బహుమతులు హర్షిత్, అశ్వితకు అందజేశారు.



ప్రణాళికతో శాంతిభద్రతల పరిరక్షణ

- జిల్లా ప్రజలకు ఎస్పీ శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

కొత్త ఆలోచనలు పకడ్బందీ ప్రణాళికతో శాంతి భద్రతల పరిరక్షణ పోలీసు యాంత్రంగం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్ అన్నారు. ఆదివారం ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా పోలీసులు, జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధికారుల సమక్షంలో నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవడం జరిగిందని అన్నారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సిక్తా పట్నాయక్‌కు పుస్తకాలు ఇచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా మొదటి అదనపు జడ్జి మాధవి కృష్ణ, రెండవ అదనపు జడ్జి సతీష్ దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ కేక్ కట్ చేసి పోలీసు అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నూతన సంవత్సరంలో శాంతి భద్రతలను పరిరక్షించడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఉండే విధంగా చూస్తూ, పోలీసులు తమ విధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రమాదాల నివారణకు, మట్కా నిర్మూలనకు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రత్యేక కార్యచరణను అవలంబించబోతుందని అన్నారు. ప్రతిరోజు సాయంత్రం పూట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించాలని తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా పూర్తిగా సీసీటీవీ నిఘాలో వచ్చే విధంగా ప్రతి మండల పోలీస్ స్టేషన్ నుండి సీసీటీవీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేయాలని సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లాలో నేరాలను కట్టడి చేయడానికి పోలీసులు మరింత శ్రమించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలో మారుమూల గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోనటువంటి ప్రజలకు మెగా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వైద్య సదుపాయం అందజేసినట్టు తెలియజేశారు. ఆదివాసీ గ్రామాల్లో కోలాం గిరిజనులకు దాదాపు 1000 దుప్పట్లు పంపిణీ చేసి గిరిజనులకు పోలీసు వ్యవస్థ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఎటువంటి ఆపత్కాల సమయంలోనైనా త్వరితగతిన డయల్ 100ను ప్రజలు విరివిగా వినియోగించి పోలీసు సేవలను పొందాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితుల పట్ల మరింత గౌరవంగా వ్యవహరిస్తూ వారి సమస్యలను త్వరిత గతిన పరిష్కరించే విధంగా కృషి చేయాలని అన్నారు. అప్పుడే బాధితులకు పోలీసులపై నమ్మకం మరింత పెరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్ శ్రీనివాసరావు, డీఎస్పీ వి.ఉమేందర్, సీసీ దుర్గం శ్రీనివాస్, సీఐలు కే పురుషోత్తం, కే సత్యనారాయణ, బి రఘుపతి, ఎం నైలు, జై కృష్ణమూర్తి ఈ చంద్రమౌళి, ప్రేమ్ కుమార్, సీఐ సైదారావు, పి గంగాధర్. కే మల్లేష్, జి.మల్లేష్, రిజర్వ్ ఇన్స్‌పెక్టర్లు, ఎస్సైలు, రిజర్వు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా బీమా కోరేగావ్ శౌర్య దివస్

నవతెలంగాణ-ఆదిలాబాద్ అర్బన్

బీమా కోరేగావ్ శౌర్య దివస్‌ను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. భుక్తాపూర్, కైలాస్‌నగర్ కాలనీలలో గల బుద్ధ విహార్‌లో వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే జోగు రామన్న పాల్గొన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, బుద్ధుడి చిత్రపటాలకు పూలమాలలు వేసి 1818లో జరిగిన యుద్ధంలో అసువులు బాసిన వీరులకు నివాళులర్పించారు. అనంతరం పంచశీల జెండాను ఆవిష్కరించి బౌద్ధ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. బహుజనులు చదువును ఆయుధంగా చేసుకుని ముందుకు సాగాలని సూచించారు. దళితులు అన్ని రంగాల్లో రాణించాలనే సదుద్దేశంతో తమ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తు చేశారు. సమాజంలో దళితుల అభ్యున్నతికి విద్య తప్పనిసరి అని అన్నారు. తల్లితండ్రులు వారి పిల్లలను ఉన్నత చదువులు చదివించేలా చూడాలని కోరారు. దేశంలోనే దళితబంధు వంటి పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని అన్నారు. బీఆర్ఎస్ జాతీయ పార్టీగా ఎదిగిందని భవిష్యత్తులో దేశవ్యాప్తంగా ఆ పార్టీ ప్రభంజనం సృష్టించనుందని దీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతికి అంకితభావంతో ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల గురించి ఇతర రాష్ట్రాల్లో నివసించే వారి బంధుమిత్రులతో చర్చించి తమ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మెన్ జనార్ధన్ రాథోడ్, డీసీసీబీ చైర్మెన్ అడ్డిబోజా రెడ్డి, దళిత సంఘాల నాయకులు రత్న జాడే ప్రజ్ఞ కుమార్, సోగల సుదర్శన్, శైలేందర్ వాగ్మరే పాల్గొన్నారు.



నార్నూర్ :భీమా కోరేగావ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. 1818 జనవరి 1న 500 మంది మాహర్ బెటాలియన్, 28 వేల మంది అగ్రవర్ణ పీశ్వాలపై యుద్ధం చేసి ఆత్మ ప్రతీకగా నిలిచిన రోజని అన్నారు. అందుకని ప్రతి సంవత్సరం జనవరి 1న భీమా కోరేగావ్ విజయోత్సవ దినోత్సవం నిర్వహించుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ ఇన్‌చార్జి చైర్మెన్ సురేష్ అడే, స్థానిక సర్పంచ్ గజానంద్ నాయక్, లోకండే చంద్రశేఖర్, ఝాడే నాందేవ్, సునీల్, రుక్మాబాయి, మీనాబాయి పాల్గొన్నారు.

గంగాజలం కోసం బయలుదేరిన మెస్రం వంశీయులు

- పది రోజుల్లో 186 కిలోమీటర్ల కాలినడక ప్రయాణం



నవతెలంగాణ-ఇంద్రవెల్లి

గంగాజలం కోసం మెస్రం వంశీయులు ఆదివారం బయలుదేరారు. ఈనెల 21న నాగోబాకు మహా జలాభిషేకానికి ఉపయోగించే గంగా జలం కోసం మెస్రం వంశీయులు ఆదివారం సాయంత్రం బయలు దేరారు. ముందుగా జిల్లా నలూ మూలల నుంచి మెస్రం వంశీయులు కేస్లాపూర్‌లోని మురాడి వద్దకు చేరుకున్నారు. అక్కడ పీఠాధిపతి మెస్రం వెంకట్‌రావ్, ప్రధాన్ దాదేరావ్, తిరుపతి, ఖటోడ (పూజారి)మెస్రం కోసు, హన్మంతుల ఆధ్వర్యంలో గంగాజలం కోసం బయలుదేరారు. బసచేసే గ్రామాలను చర్చించారు. వారి సాంప్రదాయం ప్రకారం కొబ్బరి కాయలతో పూజలు చేశారు. మెస్రం కోసు వీపుపై గంగా జలం ఝారి (కలశం)ను తెల్లటి వస్త్రంలో భద్ర పరిచారు. అనంతరం మహిళలు, పురుషులు సాంప్రదాయ పూజలు చేసి వారికి సాగనంపారు. గంగా జలం కోసం గత సంవత్సరం వంద కిలోమీటర్ల దూరంలో వెళ్లగా ఈ యేడు 186 కిలోమీటర్ల కాలినడకన వెళ్లనున్నట్లు మెస్రం పెద్దలు తెలిపారు. ఆదివారం పిట్టబొంగరం కాలి నడకన వెళ్లి అక్కడ రాత్రి బస చేస్తారు. తేదీ 2న నర్సాపూర్, 3న లోకారి (గాదిగూడ), 4న బొడ్డిగూడ(గాదిగూడ), 5న గణేష్‌పూర్ (గాదిగూడ), 6న లెండిజాల(జైనూర్), 7న (జైనూర్), 8న గుమ్నూర్ (జైనూర్), 9న మల్లాపూర్(జన్నారం)తదితర గ్రామాల్లో బసచేస్తూ 10 తారీఖున హస్తినమడుగులోని పవిత్ర గంగాజలంతో తిరిగి కాలినడకన బయలు దేరుతారు. 11న దొడంద (ఇంద్రవెల్లి) మండలానికి చేరుకొని అక్కడ ఐదు రోజుల పాటు సేద తీరుతారు. 17న మండలంలోని ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుంటారు. అక్కడ వారి ఆచార సాంప్రదాయం ప్రకారం పూజలు చేసిన అనంతరం కేస్లాపూర్‌లోని మర్రిచెట్టు వద్దకు చేరుకుంటారు. నాగోబా పూజ అయ్యే వరకు ఇక్కడే బసచేస్తారు. ఆ జలంతోనే 21 నాడు పుష్య అమావాస్య రోజున నాగోబాకు గంగా జలంతో అభిషేకం చేసి నాగోబా జాతర ఆరంభించడం ఆనవాయితీగా వస్తోంది.

ఎమ్మెల్యే, కలెక్టర్‌కు టీడబ్ల్యూజేఎఫ్ నాయకుల శుభాకాంక్షలు

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు ఎమ్మెల్యే జోగు రామన్న, జడ్పీ చైర్మెన్ జనార్ధన్‌రాథోడ్, డీసీసీబీ చైర్మెన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీ గోడం నగేష్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం స్థానిక డీసీసీబీ బ్యాంకులో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇప్పించాలని కోరగా.. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ అంశం తమ దృష్టిలో ఉందని తెలిపారు. అంతకుముందు సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు క్యాంపు కార్యాలయంలో నోటు పుస్తకాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఎస్పీ ఎం.ఉదయ్‌కుమార్‌రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మెడపట్ల సురేష్, షేక్ మొయిజ్, ఉపాధ్యక్షులు రొడ్డ దేవిదాస్, ఎండీ రఫీక్, పసుపుల స్వామి, జర్నలిస్టులు పడిగెల రాజేష్, అల్కే అశోక్, దత్తాత్రి, సుభాష్, కలాల అభిలాష్, అస్మత్, నిలేష్, అనిల్,గాజరి శ్రీకాంత్, సుధాన్, తదితరులు పాల్గొన్నారు.



ఆదివాసుల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పని చేయాలి

- ఐటీడీఏ పీఓ వరుణ్‌రెడ్డి



నవతెలంగాణ-ఉట్నూర్

ఆదివాసీల అభివృద్ధికి ఐటీడీఏ అధికారులంతా సమన్వయంతో, క్రమశిక్షణతో పని చేయాలని ఐటీడీఏ పీఓ వరుణ్ రెడ్డి అన్నారు. ఆదివారం ఐటీడీఏ కార్యాలయంలోని పీఓ చాంబర్‌లో నూతన సంవత్సర దినోత్సవం సందర్భంగా పీఓకి అధికారులు పూలమొక్కను అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అధికారులతో కలిసి పీఓ కేక్ కట్ చేశారు. ఉద్యోగులకు, సిబ్బందికి ఆయన నూతన ఆంగ్ల సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల ప్రజల అభివృద్ధికి అధికారులంతా క్రమశిక్షణతో, సమిష్టిగా పని చేయాలని అన్నారు. వివిధ పనులపై, సమస్యలపై కార్యాలయానికి వచ్చే ప్రజలతో సేవా భావంతో మెలగాలని సూచించారు. శాఖల వారీగా పురోగతిని సాధించేలా లక్ష్యాలను ఏర్పరచుకొని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. అనంతరం బంజారా రచయితల వేదిక సంబంధించిన క్యాలెండర్లను పీఓ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, పీవీటీజీ ఏపీఓ ఆత్రం భాస్కర్, ఏఓ రాంబాబు, జీసీసీ డీఎం రామానందం, ఈఈ రాథోడ్ భీంరావు, డీఈ శివ, సీసీలు పృధ్వి, వసంత్, హెచ్ఓ సుధీర్, డీపీఓ ప్రవీణ్ ఇతర శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఏఐకేఎస్ రాష్ట్ర కమిటీలో నిర్మల్ జిల్లావాసులకు చోటు





నవతెలంగాణ-నిర్మల్

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఖమ్మం పట్టణంలో డిసెంబరు 29, 30, 31 తేదీల్లో విజయవంతంగా జరిగాయి. ఈ మహాసభల్లో 87 మందితో రాష్ట్ర కమిటీ 22 మందితో కార్యదర్శి వర్గం ఎన్నిక చేశారు. నిర్మల్ జిల్లా నుండి జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా కొనసాగుతున్న డాకూర్ తిరుపతి, దుర్గం నూతన్ కుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. దుర్గం నూతన్ కుమార్ ఇప్పటికే రాష్ట్ర కమిటీ సభ్యులుగా కొనసాగుతున్నారు. ఈ మహాసభలో తిరిగి రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్నికయ్యారు. కొత్తగా నిర్మల్ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న డాకూర్ తిరుపతి రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నిక కాబడినందుకు మరింత ఉత్సాహంతో వ్యవసాయ కార్మికుల కోసం, రైతాంగం కోసం, ప్రజల కోసం ప్రజా ఉద్యమాల నిర్మాణం కోసం, ప్రజా సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలను నిర్వహించి ఉద్యమాలలో కృషిని కొనసాగిస్తామని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉచిత శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

సాయి వైకుంఠ ట్రస్ట్ ద్వారా అనేక మంది మహిళలకు వివిధ విభాగాల్లో శిక్షణ అందించి స్వయం ఉపాధి పొందేలా కృషి చేస్తున్నామని ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ రవికిరణ్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని ట్రస్ట్ కార్యాలయంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మగ్గం, టైలరింగ్‌లో ఉచిత శిక్షణ పొందుతున్న మహిళలు, యువతులు వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. అంతకుముందు టీయూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు రఘువీర్ యాదవ్, శ్రీనివాస్, టీచర్లు పెందూర్ లక్ష్మీ, పూజ రాథోడ్, శ్రావణి, వీణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రవికిరణ్ యాదవ్ మాట్లాడుతూ సాయి వైకుంఠ ట్రస్ట్ ద్వారా చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఉచిత శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు.

ఎలక్ట్రానిక్ మీడియా రిపోర్టర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-ఆదిలాబాద్ టౌన్

ఎలక్ట్రానిక్ మీడియా ఆదిలాబాద్ టౌన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. నూతన సంవత్సరం సందర్భంగా పట్టణంలోని ఎలక్ట్రానిక్ ప్రెస్‌క్లబ్‌లో సంఘం అధ్యక్షుడు రాజేశ్ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబురాలు నిర్వహించుకున్నారు. అనంతరం ఒకరికొకరు కేకు తినిపించుకొని శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. పాత్రికేయుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కలిసికట్టుగా ఉద్యమిస్తామని రాజేశ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అల్కె అశోక్, అభిలాష్, నిలేష్, మొయిజ్, అక్బర్, సుధాం పవార్, అభిషేక్, అనీల్, అశ్వక్ పాల్గొన్నారు.

క్రికెట్ జట్ల విజేతలకు బహుమతుల ప్రధానం

నవతెలంగాణ-ఆదిలాబాద్ రూరల్

అదిలాబాద్ మండలంలోని ఖండాల గ్రామపంచాయతీ పరిధిలోని దార్లొద్ది గ్రామంలో ఆదివారం కుమురం భీమ్ స్మారకార్థం నిర్వహించిన క్రికెట్ పోటీల్లో మొదటి బహుమతి రూ.17వేలు జోగు ఫౌండేషన్, చిచ్‌దరి గ్రామం రెండవ బహుమతి, ధమాన్‌గూడ గ్రామం మూడవ బహుమతి, దార్‌లొద్ది గెలుపొందారు. గెలుపొందిన జట్లకు ఎంపీపీ గంద్రత్ రమేష్, జోగు ఫౌండేషన్ తరపున బహుమతులను ప్రధానం చేసి మాట్లాడారు. క్రీడల వల్ల మానసికొల్లాసం పెంపొందుతుందని అన్నారు. అలాగే డీసీసీబీ డైరెక్టర్ మెస్రం పరమేశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మెన్ విజయలక్ష్మి రాజు, ఖండాల సర్పంచ్ అశోక్ యాపల్‌గూడ సర్పంచ్ గంగారాం, డైరెక్టర్ ప్రకాష్. అల్లచేట్టి నాగన్న, అంకుష్‌లు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నవతెలంగాణ-గుడిహత్నూర్

వసతి గృహాల్లో ఉండే విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జీసీడీఓ మెస్రం చాయా అన్నారు. ఆదివారం మండలంలోని ఉమ్రి గిరిజన ఆశ్రమ బాలిక పాఠశాలను అమె సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థినులతో కలిసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకున్నారు. అనంతరం పాఠశాలలో వంటగది, మధ్యాహ్న భోజనం, మరుగుదొడ్లు, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. పాఠశాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థుల భోజనానికి తాజాకూరగాయలు వినియోగించాలన్నారు. వంట వండే సమయంలో శుద్ధ నీటిని వాడాలని సూచించారు. పాఠశాల, వసతి గృహాల్లో ఎప్పటికప్పుడు సానిటేషన్ చేయించాలన్నారు. విద్యార్థుల ఆరోగ్య వివరాలను వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

అధికారులను కలిసిన కాంగ్రెస్ కమిటీ

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డిని ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆదివారం వారి వారి క్యాంప్ కార్యాలయాల్లో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి వారిచే కేక్ కట్ చేయించారు. జిల్లా అధికారులను కలిసిన వారిలో డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఖడే సంతోష్, పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు గుడిపెల్లి నగేష్, పట్టణ కార్యదర్శి సాదిక్, అసెంబ్లీ ఎస్సీ సెల్ చైర్మెన్ చంద్రాల రాహుల్, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.